ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

రికార్డు తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నయీంనగర్, మే 20 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూములో భద్రపర్చిన ఈవీఎంలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ సోమవారం తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసీల్దార్ విజయ్‌కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఈ నెల 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, వైద్యం తదితర సదుపాయాలను సిద్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, డీఆర్వో గణేశ్ పాల్గొన్నారు.

వారం రోజుల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్

వరంగల్, మే 20 : వర్షాలు కురుస్తున్నందున నేపథ్యంలో నగరంలోని నాలాల పూడికతీత పనులను వారం రోజు ల్లో పూర్తి చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని బొంది వాగు, దేశాయిపేట 80 ఫీట్ల రోడ్డు నాలా, డాక్టర్స్ కాలనీ, బాలాజీ నగర్ జంక్షన్ ప్రాంతాల్లో నాలాల పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూడికతీత పనుల్లో వెలువడిన చెత్తను వెంటనే రాంపూర్ డంపింగ్ యార్డ్‌కు తరలించాలన్నారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, డీఈలు రంగారావు, సారంగం, రవికిరణ్, ఏఈ సతీశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్రం శ్రీను పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

శాయంపేట, మే 20 : అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ఐదు రోజుల్లో పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా ఆదేశించారు. మండలంలోని కొత్తగట్టు సింగారం, తహరాపూర్, శాయంపేటలోని ఎంపీపీఎస్, జడ్పీఎస్ పాఠశాలల్లో పనులను సోమవారం పరిశీలించారు. శాయంపేట బాలుర పాఠశాలలో ఇంకా 40 శాతం పనులు పెండింగ్‌లో ఉండగా, త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగట్టు సింగారం పాఠశాలకు ప్రహరీ, గేటు కోసం ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. కొత్తగట్టు సింగారం వెళ్లిన సమయంలో రోడ్డుపై చెత్తాచెదారం ఉండడంతో పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించి రెండు రోజుల్లో ఫొటోలు అధికారులకు పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖ డీఈ రవీందర్, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంఈవో రమాదేవి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

వరంగల్, మే 20 : లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో సాంబశివరావు హెచ్చరించారు. సోమవారం కార్యాలయంలో జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలను 104,1098, 100 సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా, గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ నిరంజనీ దేవీ, పిల్లల డాక్టర్ మానస, మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రీకాంత్, కవిరాజ్, సూపరింటెండెంట్ ప్రపన్న కుమార్, సీహెచ్‌వో మాధవరెడ్డి, డీఈవో సందీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PASSPORT MISSING
I, SYEDA NOORIEN, W/o. SYED KHADER SHAREEF, Age: 51 yrs, Lost my Passport No. U401472, while travelling by Auto Rickshaw from Adalath to Subedari of Hanmakonda District. and I am unable to trace is and it is lost, If anyone see my Passport please inform R/o. H.No. 2-5-473, Subedari, Choti Masjid, Hanumakonda Dist.-506001.

LOST DOCUMENT
నా పేరు పోరండ్ల సవిత మరియు నేను ఆ రోజు 13 మే 2024, 12:15 PMన కరీమాబాద్ నుండి వరంగల్‌కు లోకల్ ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు, నేను నా ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంటు డాక్యుమెంట్ నంబర్: 3513/2014 పొగొట్టుకున్నాను. ఎవరైనా కనిపిస్తే, దయచేసి దిగువ చిరునామాకు అందజేయండి.
పోరండ్ల సవిత W/o. గణపతి
ఇ.నెం. 17-1-303, సుభాష్ విగ్రహం దగ్గర, కరీమాబాద్, వరంగల్. పిన్ కోడ్: 506002.
సెల్: 63007 83855.

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714

WANTED HOSPITAL STAFF
★డయాలసిస్ టెక్నీషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-00

CHANGE OF NAME
★I, SAYED ABDUL MUQEED (Old Name), R/o. H.No. 22-6-122/3, Deshaipet, Warangal, T.S.,- 506006, have Changed my name as SYED ABDUL MUQEED (New Name).
NTW-0384

CHANGE OF NAME
★I, the undersigned MADHUMATHI AKARAPU (New Name), previously called AKARAPU MADHUMATHY (Old Name), and residing at H.No.8-11-27, R.N.T. Road, Chowrastha Warangal Telangana State, and solemnly declare.
NTW-0384

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఖానాపురం: బుధరావుపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

చెన్నారావుపేట : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్థానిక నాయకులు

నల్లబెల్లి: గోవిందాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

పరకాల : పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి
- ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట/నర్సంటపేట రూరల్, మే 20 : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నర్సంపేటలోని 9, 10, 19 వార్డుల్లో పట్టణ బీఆర్ఎస్ నాయకులు గోనె యువరాజ్, రాయుడి దుశ్యంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యోగ నియామకాలపై ప్రశ్నించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. క్లస్టర్ బాధ్యులు బండి రమేశ్, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, బీరం నాగిరెడ్డి, హేమంత్, సందీప్, రవీందర్ పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మండలంలోని జీజీఆర్‌పల్లి, చిన్నగురిజాల, బీసీకాలనీల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ బాధ్యులు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, తుత్తురు రమేశ్, రాజు, ఐలయ్య పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్: జీజీఆర్‌పల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

బుధరావుపేటలో..

ఖానాపురం : చట్టసభల్లో ప్రజల గొంతుక వినిపించే ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు కోరారు. ఈ మేరకు బుధరావుపేటలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, వేల్పుల లింగయ్య, మౌలానా పాల్గొన్నారు.

పనికర, దీక్షకుంట గ్రామాల్లో..

నెక్కొండ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని పనికర, దీక్షకుంట గ్రామాల్లో ఎంపీపీ జాటోత్ రమేశ్, సొసైటీ చైర్మన్ మారం రాము, న్యాయవాది కొమ్ము రమేశ్ యాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు ఈదునూరి వెంకన్న, దీక్షకుంట నాయకులు కట్కూరి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆలకుంట సురేందర్, సలింద్ర ఓంకార్, గుండ ప్రకాశ్, కొయ్యడి సుమన్, అందె రవి పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. జక్క అశోక్, బుర్రి తిరుపతి, బోడ భద్రునాయక్, మహేందర్‌రెడ్డి, బుర్ర సుదర్శన్‌గౌడ్, అనుముల కుమారస్వామి, రమేశ్‌నాయక్, సతీశ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లబెల్లి మండలంలో..

నల్లబెల్లి: మండలంలోని కన్నారావుపేట, మూడుచెక్కలపల్లె, గోవిందాపూర్, రాంపూర్, మేడిపెల్లి, ఆసరవెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ చింతపట్ల సురేశ్‌రావు, గందె శ్రీనివాస్‌గుప్తా, సాంబయ్య, పవన్ పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల : పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ యూత్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంగిలి వీరేశ్‌రావు, బండి రమేశ్, హమీద్ పాల్గొన్నారు.

దామెరలో

దామెర : రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు సోనబోయిన కిశోర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు సోనబోయిన కిరణ్, రాకేశ్, గణేశ్, రవి కుమార్, అరవింద్, ప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.

గీసుగొండ మండలంలో..

గీసుగొండ : మండలంలోని ఆరెపల్లి, హర్జ్యాతండా, కొమ్మాలలో చల్లా యువసేన మండలాధ్యక్షుడు మంద రాజేందర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్, నరేశ్, వీరన్న, తిరుపతి, కమలాకర్, రాజు, హరి, రాజు పాల్గొన్నారు. కొమ్మాలలో జూలూరి లెనిన్‌గౌడ్, మాజీ సర్పంచ్ కవిత-రవీందర్‌రెడ్డి ప్రచారం చేశారు. మాజీ ఉపసర్పంచ్ నాగయ్య, స్వామి, తిరుమలేశ్, శివ, నరేశ్, ప్రశాంత్, ప్రవీణ్, పవన్, రమేశ్, గణేశ్ పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

పర్వతగిరి : రాకేశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఎర్రబెల్లి ప్రాంగణంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్, ఎంపీపీ కమల పంతులు, ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచులు అమడగాని రాజు, వెంకన్న నాయక్, శ్రీనివాసులు, దుర్గారావు, గోనె సంపత్, బూర శ్యామ్‌గౌడ్, దేవేందర్‌చారి, బొట్ల భాస్కర్ పాల్గొన్నారు.


నర్సంపేట: పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దామెర : రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు


గీసుకొండ : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేత

సుబేదారి, మే 20 : కానిస్టేబుల్ పుట్టా మధు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి పోలీసు శాఖ భద్రత చెక్కును సీపీ అంబర్ కిశోర్ ఝా అందజేశారు. హనుమకొండలోని సీపీ కార్యాలయంలో సోమవారం కానిస్టేబుల్ కుటుంబానికి రూ.7.89 లక్షల చెక్కును అందించారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

హసన్‌పర్తి, మే 20 : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందాడు. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. మండలంలోని అనంతసాగర్‌కు చెందిన గడ్డం సదానందం, అన్న గడ్డం కొమురయ్య(78)తో కలిసి సోమవారం ఉదయం కాజీపేట డీజిల్‌కాలనీ నుంచి స్వస్థలానికి బైక్‌పై బయల్దేరాడు. ఈ క్రమంలో సుమారు 8.45గంటలకు అనంతసాగర్ బీసీకాలనీ వద్దకు రాగానే మరో బైక్ వెనుక నుంచి ఢీకొంది. దీంతో బైకు వెనక కూర్చున్న కొమురయ్య కిందపడగా తలకు గాయాలు కావడంతో ఎంజీఎం దవఖానకు తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందాడు. సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సీఐ తెలిపారు.

మరో ఘటనలో వివాహిత..

సుజాత(ఫైల్)

నర్సంపేట రూరల్: దవాఖానలో చికిత్స పొందుతూ ఓ వివాహిత సోమవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముగ్ధంపురానికి చెందిన కునుసోత్ సూర్యకు, మహబూబాబాద్ జిల్లా గూడూర్ మండలం ఒంపుతండాకు చెందిన కునుసోత్ సుజాత(28)కు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు. సూర్య లారీడ్రైవర్, సుజాత కూలీగా పనిచేస్తున్నారు. భార్యభర్తలకు కొంతకాలంగా తరుచూ గొడవలు జరుగుతున్నాయి. తీవ్ర మనస్తాపం చెందిన ఆమె ఆదివారం రాత్రి పురుగులమందు తాగింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం నర్సంపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందింది. తండ్రి బానోత్ కీమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

హత్య కేసులో ముగ్గురి రిమాండ్

హసన్‌పర్తి, మే 20 : హత్య కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. మండల కేంద్రానికి చెందిన జల్లి సారయ్య(80) ఆదివారం ఉదయం హత్యకు గురయ్యాడు. బాధితుడి కూతురు ల్యాగ తిరుమల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఒక్క రోజులోనే దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు హత్య చేసిన నిందితులు జల్లి రమాదేవి, జల్లి సాయికృష్ణ, జల్లి శశికిరణ్‌ను పట్టుకున్నారు. వారిని సోమవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఐనవోలు/మడికొండ, మే 20 : ఐనవోలు మండలం రెడ్డిపాలెంలో నలుగురు పేకాటరాయుళ్లను సోమవారం సాయంత్రం అరెస్ట్ చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. మరో నలుగురు పరారయ్యారని, రూ.2వేలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే, మడికొండ పీఎస్ పరిధి భట్టుపల్లి శివారులో పేకాడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని, రూ.37,800 నగదు, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే రాజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

వేలేరు/ధర్మసాగర్, మే 20 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రాజయ్య కోరారు. సోమవారం వేలేరులో మండలాధ్యక్షుడు నర్సింహారావు, ధర్మసాగర్‌లో మండలాధ్యక్షుడు మునిగెల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో రాజయ్య, నియోజకవర్గ కో ఆర్డినేటర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్యావంతుడు, మేధావి అయిన రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ప్రశ్నించే గొంతుకను చట్టసభకు పంపాలన్నారు. బూత్ కమిటీలు ఓటర్లను కలిసి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. చింతపండు నవీన్ ఒక బ్రోకర్ అని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తికి ఓటుతో మేధావులు బుద్ధి చెప్పాలన్నారు. అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు వేయొద్దన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, వైస్ఎంపీపీ సంపత్, కో ఆప్షన్ సభ్యుడు జానీ, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, యూత్ అధ్యక్షుడు సురేశ్, నాయకులు భూపతిరాజ్, సంపత్, ప్రసాద్, మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి, రాష్ట్ర నాయకులు బొడ్డు ప్రభుదాసు, చాడ కుమార్, లాల్, రాజమణి, శోభ, రమేశ్, హరీశ్, మధు, దేవేందర్‌రావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత

ధర్మసాగర్ : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొడ్డు సోమయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు రూ.2 చెక్కులను అందజేశారు. అలాగే బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జిగా కరుణాపురం గ్రామానికి చెందిన గుర్రపు ప్రవీణ్‌ను మాజీ ఎమ్మెల్యే రాజయ్య నియమించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్ట్

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ చంద్రమోహన్

నెక్కొండ, మే 20: నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని నెక్కొండ సీఐ చంద్రమోహన్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఫర్టిలైజర్ షాపుల యజమానులు, వ్యవసాయాధికారి నాగరాజుతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయశాఖ, టాస్క్‌ఫోర్స్, ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపుల్లో తనిఖీలు చేస్తామన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసేవారిపై, నకిలీ విత్తనాలు విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గడువు పూర్తయిన విత్తనాలు, పురుగుమందులను విక్రయించొద్దని, విత్తనాలను లూజ్‌గా అమ్మొద్దని చెప్పారు. ఏవో నాగరాజు మాట్లాడుతూ ప్రతి విత్తన డీలర్ అమ్మకం, నికరం వివరాలను ప్రతి నెల 2వ తేదీలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫామ్-డీని అందించాలని సూచించారు. బీటీ-3 రకం పత్తిరకం విత్తనాలకు అనుమతి లేదన్నారు. దుకాణాల్లో స్టాక్‌బోర్డ్, ధరల పట్టిక కొనుగోలుదారులకు కనబడేలా ఉండాలన్నారు. రైతులకు రశీదు ఇవ్వాలని, అందులో రైతుల సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఏఈవోలు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

విత్తనాల షాపుల తనిఖీ

గిర్మాజీపేట : స్టేషన్‌రోడ్‌లోని పలు విత్తన షాపులను ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏవో విజ్ఞాన్ పాల్గొన్నారు.

భద్రకాళీ బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

తటాకంలో అమ్మవారికి చక్రస్నానం

భద్రకాళీ అమ్మవారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

వరంగల్, మే 20 : పదకొండు రోజుల పాటు వైభవంగా సాగిన భద్రకాళీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. సోమవారం ఉదయం నిత్యాహ్నికం, చూర్ణోత్సవం జరిపిన ఆనంతరం చెరువులో అమ్మవారికి ప్రధాన అర్చకుడు శేషు ఆధ్వర్యంలో చక్రస్నానం చేయించారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మేయర్ గుండు సుధారాణి-ప్రభాకర్, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, శామంతుల శ్రీనివాస్ అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, సమర్పించారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు..

నర్సంపేట రూరల్ : పట్టణంలోని ద్వారకపేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. వారం రోజులుగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. చివరి రోజు ఆలయ కమిటీ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, ప్రధాన అర్చకుడు ఆరుట్ల వెంకటాచార్యులు, ఆరుట్ల శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాఅన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు బూర్గు సాంబయ్యగౌడ్, మోతె నరేందర్‌రెడ్డి, గాండ్లోజు భాస్కరాచారి, నంద్యాల సురేష్‌రెడ్డి, పాపని వేణు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, గోపగాని వెంకటేశ్వరగౌడ్, యాదగిరి, జగన్, లక్ష్మారెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

నేటి నుంచి మత్స్యగిరి బ్రహ్మోత్సవాలు

శాయంపేట : శాయంపేటలోని మత్స్యగిరి స్వామి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలను మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల భిక్షపతి సోమవారం తెలిపారు. ఈ నెల 22న ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం ఒంటిగంటకు మహాఅన్నదానం, 23న ఉదయం పూర్ణాహుతి, 24న సాయంత్రం రథోత్సవం, 25న ఉత్సవాలు పరిసమాప్తమవుతాయని చైర్మన్ తెలిపారు.

రేవంత్‌రెడ్డికి నాకు మధ్యనే పోటీ

చింతపండు నవీన్ ఓ బ్లాక్ మెయిలర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్

మాట్లాడుతున్న బక్క జడ్సన్

హనుమకొండ చౌరస్తా, మే 20 : ర